
# భారత రాజ్యాంగం.. ప్రపంచ రాజ్యాంగాలకు ఆదర్శం

పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ




**డిసెంబర్ 00 తరువాయి**

**ముసాయిదా కమిటీ ఛైర్మన్ బీఆర్ అంబేద్కర్ సభ్యులు**

- ఎన్ గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణ స్వామి అయ్యంగార్ డాక్టర్ కే ఎం మున్షీ, సయ్యద్ మహ్మద్ సాదుల్లా, ఎన్ మాధవరావు (అనారోగ్య కారణంగా బీఎల్ మిత్తల్ రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో సభ్యుడయ్యాడు), టీటీ కృష్ణమాచారి (డీపీ ఖైతాన్ మరణంతో ఆయన స్థానంలో వచ్చారు)

**ప్రపంచంలో రాజ్యాంగాలు**

- ప్రపంచంలో పురాతనమైన రాజ్యాంగం సాన్ మరినో. ఈ రాజ్యాంగం 1600, అక్టోబర్ 8న రూపొందించారు. ఈ రాజ్యాంగం ఇప్పటికీ అమల్లో ఉంది. 2002లో చివరిసారి దీన్ని సవరించారు. 1778, జూన్ 21న అమెరికా రాజ్యాంగం రెండో స్థానంలో ఉంది.

| | |
|---|---|
| **రిపబ్లిక్ ఆఫ్ పోలాండ్** | 1791, మే 3న |
| **నెదర్లాండ్స్** | 1815 |
| **బెల్జియం** | 1831, ఫిబ్రవరి 7 |
| **లక్సెంబర్గ్** | 1841, అక్టోబర్ 12 |
| **స్విట్జర్లాండ్** | 1848, సెప్టెంబర్ 12 |
| **డెన్మార్క్** | 1849, జూన్ 5 |
| **కెనడా** | 1867, జూలై 1 |

తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

**లిఖిత రాజ్యాంగాల్లో..**

- ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత్. ఇందులో 1,46,385 పదాలు ఉన్నాయి. ఆ తరువాతి స్థానాల్లో నైజీరియా (66,263), బ్రెజిల్ (64,488), మలేషియా (64,080), పపువా న్యూగినియా (58,490)లు నిలిచాయి

**భారత రాజ్యాంగానికి అధారాలు**

- ఉన్న ఆధారాలను రెండు రకాలుగా విభజించవచ్చు. అవి : స్వదేశీ ఆధారాలు, విదేశీ ఆధారాలు

**స్వదేశీ ఆధారాలు**

- దేశంలో అనాదిగా ఉన్న స్థానిక స్వపరిపాలన, నెహ్రూ రిపోర్ట్, భారత జాతీయ కాంగ్రెస్ తీర్మానాలు, గాంధీజీ ఆదర్శాలు, రాజ్యాంగ నిర్మాతల వినూత్న ఆలోచనలు మొదలైనవి.

**విదేశీ ఆధారాలు**

- ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి విశిష్ట లక్షణాల ఆధారంగా స్వీకరించినవి.

**ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించిన అంశాలు**

- ప్రపంచంలో ఉన్న రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి మనకు ఉపయోగపడే భావనలను తీసుకున్నారు. ఇలా సొంత ఆలోచనలకు, ప్రపంచంలోని అత్యుత్తమ అంశాలను కలిపి మన రాజ్యాంగంలో పొందుపరిచారు. ఏ దేశం నుంచి ఏ అంశాలను సేకరించారంటే..

**1935 భారత రాజ్యాంగం..**

- కేంద్ర, రాష్ర్టాలతో సమాఖ్య వ్యవస్థ, ఫెడరల్ కోర్టు, రాష్ట్రపతి పాలన, గవర్నర్ పదవి, విచక్షణాధికారాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు, ఇతర పరిపాలనాంశాలు.

**అమెరికా రాజ్యాంగం**

- రాజ్యాంగ ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, సమాఖ్య ప్రభుత్వం ఎలక్టోరల్ కాలేజీ, సొంత న్యాయవ్యవస్థ, శాసన, కార్య, న్యాయవ్యవస్థల మధ్య అధికార విభజన, న్యాయ సమీక్ష

| రాజ్యాంగ సభ కమిటీలు | కమిటీ అధ్యక్షులు |
|---|---|
| సలహా సంఘం | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| కేంద్ర రాజ్యాంగ కమిటీ అధ్యక్షులు | నెహ్రూ |
| కేంద్ర అధికారాల కమిటీ అధ్యక్షులు | నెహ్రూ |
| రాష్ర్టాల సంప్రదింపుల కమిటీ అధ్యక్షులు | నెహ్రూ |
| సారథ్య కమిటీ | రాజేంద్ర ప్రసాద్ |
| నియమనిబంధన కమిటీ | రాజేంద్ర ప్రసాద్ |
| జెండా కమిటీ | రాజేంద్ర ప్రసాద్ |
| ప్రాథమిక హక్కుల కమిటీ | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| రాష్ర్టాల అధికారాల కమిటీ | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| అల్ప సంఖ్యాక వర్గాల కమిటీ | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| రాష్ట్ర రాజ్యాంగ కమిటీ | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| ప్రాథమిక హక్కుల ఉప కమిటీ | జేబీ కృపలానీ |
| అల్ప సంఖ్యాక వర్గాల ఉప కమిటీ | హెచ్ సీ ముఖర్జీ |
| ఈశాన్య రాష్ర్టాల హక్కుల కమిటీ | గోపీనాథ్ |
| అసోం మినహా ప్రత్యేక ప్రాంతాల కమిటీ | ఏవీ టక్కర్ |
| హౌస్ కమిటీ<br>సభా వ్యవహారాల కమిటీ | పట్టాభిరామయ్య<br>జీవీ మౌలాంకర్ |

**బ్రిటన్**

- పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, మంత్రిమండలి వ్యవస్థ, చట్టబద్ధపాలన, సమానత్వపు హక్కు, ఏక పౌరసత్వం, సుప్రీం కోర్టు, హైకోర్టులకు రిట్ జారీ చేసే అధికారం, ద్విసభల విధానం, స్పీకర్ వ్యవస్థ, చట్టాల రూపకల్పన ప్రక్రియ

**కెనడా**

- శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వం, సమాఖ్య వ్యవస్థ, కేంద్ర రాష్ర్టాల మధ్య అధికార పంపిణీ, కేంద్రానికి అవశిష్ట (రెసిడ్యుయరీ) అధికారాల పంపిణీ, గవర్నర్‌ల నియామకం, సుప్రీంకోర్టు పరిధి.

**ఐర్లాండ్**

- ఆదేశిక సూత్రాలు, రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ, రాజ్యసభకు సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేసే ప్రక్రియ.

**ఫ్రాన్స్**

- గణతంత్రం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం ప్రక్రియలు

**ఆస్ట్రేలియా**

- ఉమ్మడి జాబితా, ఉభయ సభల సంయుక్త సమావేశం, స్వేచ్ఛా వాణిజ్యం

**యూఎస్ఎస్ఆర్ (సోవియట్ యూనియన్)**

- ప్రాథమిక విధులు, ప్రవేశికలోని సామ్యవాద, ఆర్థిక, రాజకీయ, న్యాయ భావనలు

**జర్మనీ**

- అత్యధిక పరిస్థితుల్లో ప్రాథమిక హక్కుల రద్దు, సమయంలో కేంద్రానికి అదనపు అధికారాలు

**దక్షిణాఫ్రికా**

- రాజ్యసభ సభ్యుల ఎన్నిక, రాజ్యాంగ సవరణలు

**జపాన్**

- న్యాయసూత్రాలు

**ముఖ్య రాజ్యాంగాల రచనా కాలం**

| దేశం | ప్రకరణాల సంఖ్య | రచనకు పట్టిన కాల వ్యవధి |
|---|---|---|
| అమెరికా | 7 | 4 నెలల కంటే తక్కువ |
| కెనడా | 147 | 2 సంవత్సరాల 6 నెలలు |
| ఆస్ట్రేలియా | 126 | 9 సంవత్సరాలు |
| దక్షిణాఫ్రికా | 153 | 1 సంవత్సరం |
| భారతదేశం | 395 | 2 సం.ల 11 నె. 18 రో. |

**రాజ్యాంగ పరిషత్ నిర్వహించిన విధులు**

- 1947, జూలై 22న జాతీయ జెండాను ఆమోదించారు
- రాజ్యాంగ పరిషత్ కేంద్ర శాసనసభగా కూడా పనిచేసింది
- స్వతంత్ర శాసనసభగా 1947, నవంబర్ 17న సమావేశమై మొదటి స్పీకర్‌గా జీవీ మౌలాంకర్‌ను ఎన్నుకొంది.
- భారత రాజ్యాంగ పరిషత్ చిహ్నంగా ఏనుగును గుర్తించింది.
- దేవనాగరిలో ఉన్న లిపి హిందీని కేంద్ర భాషగా 1949, సెప్టెంబర్ 14న ఆమోదించింది.
- కామన్‌వెల్త్‌లో భారత సభ్యత్వాన్ని 1949, మే లో ధ్రువీకరించారు
- తొలి రాష్ట్రపతిగా రాజేంద్రప్రసాద్‌ను 1950, జనవరి 24న ఎన్నుకొంది.
- 1950, జనవరి 24న జాతీయ గీతాన్ని, జాతీయ గేయాన్ని ఆమోదించింది.

**ప్రియాంబుల్**

- రాజ్యాంగానికి ముందుమాటే ప్రవేశిక. రాజ్యాంగం లక్ష్యాలు, ఆశయాలు, ఆదర్శాలను ప్రవేశిక వివరిస్తుంది. ప్రజలే రాజ్యాంగ నిర్మాతలు. అధికారానికి వారే మూలం అనే విషయాన్ని ప్రస్ఫుటీకరిస్తుంది. భారత రాజ్యాంగం మౌలిక స్వభావానికి ప్రవేశిక దర్పణం పడుతుంది.

**ప్రవేశిక**

- భారత ప్రజలైన మేము 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని మేమే రూపొందించుకున్నాం. మాకు మేమే రూపొందించుకున్నాం. మాకు మేమే సమర్పించుకున్నాం. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా ప్రకటిస్తున్నాం. ప్రవేశికలో తొలుత 'సామ్యమాద', 'లౌకికతత్వం', 'సమగ్రత' అనే పదాలు లేవు. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976లో వీటిని చేర్చారు.

**ప్రవేశికలో పేర్కొన్న పదాలు, వాటి భావనలు సర్వసత్తాక (సావర్నిటీ)**

- మన దేశం సర్వ స్వతంత్రమైనది. సార్వభౌమాధికారం కలిగినది.
- దానిపై ఏ విదేశీ శక్తికి అధికారం లేదు.
- వివిధ అంతర్జాతీయ సంస్థల్లో, దేశాల కూటమిలో సభ్యత్వం ఉన్నప్పటికీ వాటి ఆధిపత్యం మనపై ఉండదు.

**సామ్యవాద**

- ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించడం, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించేడట్లు చేయడం

**లౌకికతత్వం**

- అంటే మత ప్రమేయం లేని అని అర్థం. భారత ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తుందని అర్థం.

**గణతంత్రం**

- ప్రజలు లేదా ప్రజల చేత ఎన్నుకొన్న ప్రతినిధులు వద్ద సర్వోన్నత అధికారం ఉండటం. ప్రజలతో ఏర్పడిన ప్రభుత్వం అని అర్థం

**దేశ రూపురేఖలు మార్చిన ముఖ్యమైన రాజ్యాంగ సవరణలు**

- మారుతున్న పరిస్థితులు, ఎదురవుతున్న సవాళ్లు, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో.. రాజ్యాంగ మౌళిక సూత్రాలకు భంగం కలగకుండా వివిధ లక్ష్యాలతో రాజ్యాంగాన్ని ఇప్పటి వరకు 106 సార్లు సవరించారు.

**మొదటి సవరణ – 1951**

- రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఏడాదిన్నర తర్వాత 1951, జూన్ 18న తొలి సవరణ జరిగింది. భూసంస్కరణలు, ఇతర చట్టాలకు న్యాయసమీక్షకు రక్షణ కల్పించారు. మాట్లాడే హక్కుకు మూడు పరిమితులను కల్పించారు.

**చివరి సవరణ 106వ సవరణ – 2023**

- మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది.
- క్యాలీగ్రఫీలో మాస్టర్‌గా ప్రసిద్ధి చెందిన ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజదా అందమైన దస్తూరిలో ఇటాలిక్ ఫాంట్‌లో హిందీ, ఇంగ్లిష్ భాషల్లో రాశారు.
- ఎలాంటి పారితోషకం తీసుకోలేదు. అందుకు బదులుగా ప్రతిపేజీలో తన పేరును మొదటి పేజీలో తనతో పాటు, తన తాత పేరు రాసుకునేందుకు అనుమతిని కోరారు.
- ఆ రాజ్యాంగ మూల ప్రతులను పార్లమెంటు హౌస్‌లోని లైబ్రరీలో హీలియం పెట్టెలో భద్రపరిచారు. హీలియం వాయువు ఇతర పదార్థాలతో రసాయన చర్యలకు గురికాదు. అందులో భద్రపరిచిన వస్తువులు ఎన్ని రోజులైనా పాడవకుండా అలానే కొత్తవాటిలా ఉంటాయి.
- రాజ్యాంగం తొలిప్రతిని డెహ్రాడూన్‌లో ప్రచురిస్తే.. ఫొటోలను సర్వే ఆఫ్ ఇండియా సమకూర్చింది.
- హిందీ, ఇంగ్లిష్‌లో తయారైన రెండు రాజ్యాంగ ప్రతులపై రాజ్యాంగ పరిషత్‌లోని 299 మంది సభ్యుల్లో 284 మంది సంతకాలు చేశారు. మిగిలిన 15 మందిలో ఒకరు మృతి చెందారు. మరొకరిని తొలగించారు. 13 మంది తుది భేటీకి హాజరుకాలేదు.
- భారత రాజ్యాంగ పరిషత్ చిహ్నం ఏనుగు. దీన్నే తరువాత మన దేశ వారసత్వ జంతువుగా గుర్తించారు.

**అనంతారపు కృష్ణయ్య,**
**డైరెక్టర్,**
**శ్రీసాయి కోచింగ్ సెంటర్,**
**కోదాడ,**
**9948750605**



### విద్య, ఉద్యోగ సమాచారం

**బీఐఎస్‌లో..**

**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టులు:** రిసోర్స్ పర్సన్
- ఈ పోస్టులు తెలంగాణ, ఏపీ, పుదుచ్చేరిలో ఉన్నాయి.
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 5
- **వెబ్‌సైట్:** https://www.bis.gov.in

**ముంబై పోర్ట్‌లో...**

**ముంబై పోర్ట్ అథారిటీలో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** పైలట్, మెరైన్ ఇంజినీర్, డిప్యూటీ ప్లానర్, అసిస్టెంట్ పోర్ట్ సేఫ్టీ అండ్ ఫైర్ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** www.mumbaiport.gov.in

**ఐఐటీలో...**

**ధన్‌బాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 82
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** www.iitism.ac.in


**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : నమూనా ప్రశ్నాపత్రం, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఏ పద్ధతి ద్వారా యూరప్‌లో వర్తకులు వస్త్ర వ్యాపారం చేశారు?

టెట్ ప్రత్యేకం
సోషల్ స్టడీస్



**డిసెంబర్ 9 తరువాయి**

**113. తెలంగాణ శాసనసభలో షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించిన సభ్యుల సంఖ్య?**
1. 19 2. 17
3. 12 4. 9

**114. తెలంగాణ రాష్ట్రంలో ఒక బిల్లు చట్టంగా మారాలంటే ఎవరు ఆమోదించాలి?**
1. శాసనసభ
2. శాసనసభ, శాసనమండలి
3. శాసనసభ, శాసనమండలి, గవర్నర్, రాష్ట్రపతి
4. శాసనసభ, శాసనమండలి, గవర్నర్

**115. తెలంగాణ శాసనసభలో రిజర్వేషన్‌లు కలిగిన వర్గాలు?**
1. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలు
2. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాల స్త్రీలు
3. షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన వర్గాలు
4. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఆంగ్లో ఇండియన్‌లు, వెనుకబడిన వర్గాలు

**116. రాష్ట్ర గవర్నర్‌ను నియమించే వారు?**
1. రాష్ట్రపతి
2. ముఖ్యమంత్రి
3. పార్లమెంటు
4. ప్రధానమంత్రి

**117. శాసనమండలిలో ఎన్నుకొనే సభ్యుల వాటా?**
1. 3/6 2. 4/6
3. 5/6 4. 1/6

**118. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ కాలంలో శాసనమండలి లేదు?**
1. 1985–2007
2. 1983–2003
3. 1985–2005
4. 1987–2007

**119. కింది పదవికి పోటీ చేయడానికి 30 సంవత్సరాల కనీస వయస్సు ఉండాలి?**
1. సర్పంచ్
2. మున్సిపల్ కౌన్సిలర్
3. ఎమ్మెల్యే
4. ఎమ్మెల్సీ

**120. తెలంగాణ శాసనమండలిలో సభ్యుల సంఖ్య?**
1. 40 2.50
3. 60 4.70

**121 శాసన మండలికి సంబంధించి కింది వాక్యాల్లో సరైన వాక్యం ఏది?**
1. శాసనసభ్యులు 1/3వ వంతు మందిని ఎన్నుకొంటారు
2. స్థానిక సంస్థల ప్రతినిధులు 1/4వ వంతు మందిని ఎన్నుకొంటారు
3. పట్టభద్రులు 1/2వ వంతు మందిని ఎన్నుకొంటారు
4. గవర్నర్ 1/6వ వంతు మందిని ఎన్నుకొంటారు.
1. 1, 2, 3, 4 2. 1, 2, 3
3. 1, 2, 4 4. 2, 3, 4

**122. తెలంగాణ శాసనమండలికి సంబంధించి కింది వాటిని జతపరచండి?**
1. శాసనసభ్యుల ద్వారా ఎంపికయ్యే వారు ఎ. 14 మంది
2. ఉపాధ్యాయుల ద్వారా ఎంపికయ్యే వారు బి. ఆరుగురు
3. గవర్నర్‌చే నామినేట్ చేయబడేవారు సి. ముగ్గురు
1. 1–ఎ, 2–బి, 3–సి
2. 1–బి, 2–సి, 3–ఎ
3. 1–సి, 2–ఎ, 3–బి
4. 1–ఎ, 2–సి, 3–బి

**123. తహసీల్దార్ వివిధ రకాల భూ ధ్రువ పత్రాలు జారీ చేయుడానికి ప్రవేశపెట్టినది?**
1. ఈ–సేవ 2. మీ సేవ
3. ఆన్‌లైన్ సేవ 4. భూ సేవ

**124. WALTA అంటే?**
1. వేస్ట్ ల్యాండ్ అండ్ ట్రేస్ అథారిటీ
2. వాటర్, ల్యాండ్ అండ్ ట్రేస్ ప్రొటెక్షన్ అథారిటీ
3. వాటర్ లేయర్ అండ్ ట్రైలర్ అథారిటీ
4. వాటర్ ల్యాండ్ అండ్ ట్రైబల్ అథారిటీ

**125. తెలంగాణ రాష్ట్రంలో గల జిల్లాలు?**
1. 21 2. 33
3.31 4. 23

**126. మన రాష్ట్రంలో ఎరుక తెగ వారి ప్రధాన వృత్తి?**
1. బుట్టల తయారీ
2. చెప్పుల తయారీ
3. చీరల తయారీ
4. వ్యవసాయ పనులు

**127. ఎరుక తెగ స్త్రీలు వారసత్వంగా చేసే పని?**
1. బట్టల తయారీ
2. సోది చెప్పుట
3. బుట్టలకు రంగులు వేయుట
4. చెప్పుల తయారీ

**128. ఎరుకల భాషలో మిళితమై ఉండే భాష?**
1. తెలుగు 2. తమిళం
3. కన్నడం 4. పైవన్నీ

**129. మగ్గం మీద నేతకు ముందేములుకు రంగులద్దే పద్ధతి?**
1. ఇక్కత్ 2. కలంకారీ
3. ఫీలిగ్రీ 4. కాటన్‌డై

**130. పోచంపల్లి డిజైన్‌లో కన్పించే ఛాయలు?**
1. 1 2. 2
3. 3 4. 4

**131. దేశంలో మొదట పేటెంట్ పొందిన చీర?**
1. గద్వాల్ 2. వెంకటగిరి
3. చీరాల 4. పోచంపల్లి

**132. బట్టలో వార్ఫ్ అనగా?**
1. నీలపు దారాలు 2. అడ్డుదారాలు
3. డిజైన్ 4. రంగులు

**133. పోచంపల్లి నేత పనివారు పట్టుదారం?**
1. ఇనుప రజను, హైపో ద్రావణం
2. ఇనుప రజను, వెనిగర్ క్షారం
3. జింక్, వెనిగర్
4. ఇనుప రజను, ఆముదం

**134. కాగితం తయారీలో గల 5 దశలను సరైన క్రమంలో అమర్చండి?**
ఎ. పేపర్ కటింగ్ బి. గుజ్జును పరచడం
సి. ముక్కలు చేయడం
డి. కలపగుజ్జు తయారీ
ఇ. వత్తటం
1. సి, బి, ఇ, డి, ఎ
2. సి, డి, ఇ, బి, ఎ
3. సి, ఎ, బి, డి, ఇ
4. సి, డి, బి, ఇ, ఎ

**135. కాగితం తయారీకి కావలసిన ముడి పదార్థాలు?**
1. వెదురు 2. యూకలిప్టస్
3. సుబాబుల్ 4. పాతకాగితం
ఎ. ఎ, బి, సి బి. బి, సి, డి
3. ఎ, బి, సి, డి 4. ఎ, బి, డి

**136. కింది వాటిలో శాశ్వత ఉద్యోగులు పొందే సౌకర్యం?**
1. ప్రావిడెంట్ ఫండ్
2. ESI సౌకర్యం
3. వేతనంతో కూడిన సెలవులు
4. పైవన్నీ

**137. కాగితం పరిశ్రమకు కావలసిన కనీస విద్యుత్ సామర్థ్యం?**
1. 25 యె.వా 2. 100 యె.వా
3. 150 యె.వా 4. 200 యె.వా

**138. కింది కార్మికుల్లో అతి తక్కువ సౌకర్యాలు పొందేవారు?**
1. శాశ్వత ఉద్యోగి
2. కాంట్రాక్ట్ కార్మికుడు
3. దినసరి కూలీ
4. అవుట్ సోర్సింగ్ కార్మికుడు

**139. 44వ జాతీయ రహదారి ఏ రాష్ట్రం గుండా ప్రయాణించదు?**
1. కేరళ 2. ఉత్తర ప్రదేశ్
3. తెలంగాణ 4. కర్ణాటక

**140. నిజాం స్టేట్ రైల్వే రోడ్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో మొదటితరం బస్ ?**
1. దక్కన్ సింగ్ 2. దక్కన్ క్వీన్
3. దక్కన్ ఎక్స్‌ప్రెస్ 4. గోల్కొండ క్వీన్

**141. 1981–2001 మధ్య ఆరు పెద్ద పట్టణాల్లో నివసించే జనాభా రెండితలు పెరగగా వాహనాల సంఖ్య ?**
1. మూడు రెట్లు పెరిగింది
2. నాలుగు రెట్లు పెరిగింది
3. ఐదు రెట్లు పెరిగింది
4. ఎనిమిది రెట్లు పెరిగింది

**142. నిజాం స్టేట్ రైల్వే రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌ను స్థాపించిన సంవత్సరం?**
1. 1929 2.1932
3. 1935 4.1937

**143. దేశంలో రైలు ద్వారా ప్రయాణిస్తున్న ప్రయాణికుల భాగం?**
1. 1/5వ వంతు 2. 1/4వ వంతు
3. 1/3వ వంతు 4. 2/4వ వంతు

**144. ట్రాఫిక్ వాహనాలు వెళ్లడానికి సిద్ధంగా ఉండమని తెలిపే గుర్తు?**
1. ఎరుపు రంగు
2. ఆకుపచ్చ రంగు
3. ఆరెంజ్ రంగు
4. పసుపు పచ్చ రంగు

**145. ప్రతి సంవత్సరం రవాణా శాఖ రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించే సమయం?**
1. ప్రతినెల మొదటి రోజు
2. సంవత్సరానికి మూడుసార్లు ఎప్పుడైనా
3. సంవత్సరంలో చివరి వారం
4. సంవత్సరంలో మొదటి వారం

**146. తెలంగాణ, ఏపీలో గల మొత్తం ఓడరేవుల సంఖ్య?**
1. 10 2. 12
3.15 4.16

**147. యూరప్‌లో వర్తకుల ఏ పద్ధతి ద్వారా వస్త్ర వ్యాపారం చేశారు?**
1. సబ్ కాంట్రాక్టింగ్ పద్ధతి
2. పుల్లర్స్ పద్ధతి
3. కాంట్రాక్టింగ్ పద్ధతి
4. నేత అమ్మకం పద్ధతి

**148. జల రవాణా రోడ్డు రవాణాలో ఎన్నో వంతు వ్యయాన్ని తగ్గించింది?**
1. 1/2వ వంతు 2. 1/3వ వంతు
3. 1/4వ వంతు 4. 1/5 వ వంతు

**149. జార్జ్ స్టీవెన్‌సన్ కనుగొన్న చలన శక్తి యంత్రం లివర్ పూల్ నుంచి మాంచెస్టార్ వరకు గంటకు 46 కిం.మీ వేగంలో ఎంత దూరం ప్రయాణించింది?**
1. 62 కి.మీ 2. 64 కి.మీ
3. 66 కి.మీ 4. 68 కి.మీ

**150. జూన్ లేడన్ మెక్ డమ్ ఏ సంవత్సరంలో కంకర రాళ్లతో రోడ్డును నిర్మించే పద్ధతిని కనుగొన్నాడు ?**
1. 1830 2.1840
3. 1850 4. 1860

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 113 3 | 114 4 | 115 2 | 116 1 |
| 117 3 | 118 1 | 119 4 | 120 1 |
| 121 3 | 122 4 | 123. 2 | 124. 2 |
| 125. 2 | 126. 1 | 127. 2 | 128. 4 |
| 129. 1 | 130. 3 | 131. 4 | 132. 1 |
| 133. 2 | 134. 4 | 135. 3 | 136. 4 |
| 137. 1 | 138. 3 | 139. 1 | 140. 2 |
| 141. 4 | 142. 2 | 143. 1 | 144. 3 |
| 145. 4 | 146. 3 | 147. 1 | 148. 2 |
| 149. 2 | 150. 2 | | |

**ఆంజనేయులు**
**ఫ్యాకల్టీ,ఏకేఆర్ స్టడీ సర్కిల్**

**మీకు తెలుసా?**

**జీవసాంకేతికత**

- మానవాళి అవసరాలకు సూక్ష్మజీవులు, వృక్ష, జంతు కణాలకు (లేదా) కణాల భాగాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, ఉత్పత్తి చేసే పరిజ్ఞానాన్ని జీవ సాంకేతికతగా పరిగణిస్తారు.
- ఉదా. హార్మోన్లు, ఎంజైమ్‌లు, టీకాలు, వృద్ధి కారక హార్మోన్‌లు, ఆల్కహాల్
- జీవరాశుల వినియోగం ద్వారా వైద్యరంగం, ఇతర రంగాల్లో మానవాళి అవసరాలను తీర్చగలిగే పదార్థాలను ఉత్పత్తి చేసే పరిజ్ఞానాన్ని జీవ సాంకేతికత పరిజ్ఞానం అంటారు.
- జీవ సాంకేతికత పరిజ్ఞానంలో వినియోగించే వివిధ పద్ధతులు, పరికరాల వల్ల దీన్ని బయో ఇంజినీరింగ్, బయో మెడికల్ ఇంజినీరింగ్, మాలిక్యులర్ ఇంజినీరింగ్ వంటి విభాగాల అరుదైన మేలుకలయికగా పరిగణించవచ్చు.
- జీవ సాంకేతికత అనే పదాన్ని 1919లో ప్రతిపాదించింది హంగేరి శాస్త్రవేత్త కార్ల్ ఎరికె
- 20వ శతాబ్దం చివర, 21వ శతాబ్దం మొదట్లో జీవ సాంకేతికతలో వచ్చిన పరిశోధనలు, అభివృద్ధి ఫలితంగా మరికొన్ని శాస్త్ర విభాగాలు విస్తృతంగా వెలుగులోకి వచ్చాయి. అవి... genomics, recombinant genetechniques, applied immu nology, development of Pharmaceutical Therapies, రోగ నిర్ధారక పద్ధతులు.
- వ్యవసాయానికి సంబంధించి చరిత్రను పరిశీలిస్తే రైతులు తమకు తెలియకుండానే తమ పంటలను నూతన వాతావరణ పరిస్థితుల్లో సాగు చేయడం కావలసిన లక్షణాలను, పంట ఉత్పత్తులకు ఆపాదించడం కోసం చేసే బ్రీడింగ్ వంటి ప్రక్రియలను జీవసాంకేతికత పరిజ్ఞానం తొలి అనువర్తనంగా చెప్పవచ్చు.